క్లుప్తంగా

సర్వే గడువు పెంచాలి

మహబూబాబాద్/ కురవి : సమగ్ర సర్వే చేయడానికి గడువు పెంచాలని పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు సంకా భద్రినారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల సతీష్‌రెడ్డి డిమాండ్ చేశారు.ఈ మేరకు గురువారం కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు. అలాగే సర్వే చేస్తున్న ఉపాధ్యాయులపై ఎలాంటి ఒత్తిడి పడకుండా చూడాలని టీపీటీఎఫ్ సీరోలు మండల శాఖ కురవి ఎంపీడీఓకు వినతిపత్రం అందజేశారు. సీరోలు మండల అధ్యక్షుడు అక్కినపల్లి బాబురావు అన్నారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి సజ్జనము విద్యాసాగర్, నాయకులు మనోహర్ పాల్గొన్నారు.

టవర్ నిర్మాణం నిలిపివేయాలి



మహబూబాబాద్ : కాలనీలో టవర్ నిర్మాణాన్ని నిలిపివేయాలని ఆర్టీసీ కాలనీవాసులు ఆర్.నరేష్‌రెడ్డి, వికాస్, చంద్యా డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని నర్సంపేట రోడ్డులో గురువారం ఆర్టీసీ కాలనీవాసులు ఆందోళన చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ టవర్ నిర్మాణం చేయొద్దని మున్సిపల్ కార్యాలయంలో పలు మార్లు వినతులు ఇచ్చినా అనుమతి ఇవ్వడం దారుణమన్నారు. పోలీసులు అక్కడికి చేరుకుని ఆందోళనకారులను సముదాయించి విరమింపచేశారు.

పరీక్ష కేంద్రాల పరిశీలన

మహబూబాబాద్ అర్బన్ : ఈ నెల 17, 18న జరగనున్న గ్రూప్–3 పరీక్ష కేంద్రాలను జిల్లా అధికారులు గురువారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి నర్సింహస్వామి, ఉద్యాన శాఖ అధికారి మరియన్న, సర్వే ఏడీ నర్సింహమూర్తి, వేముల సురేష్ పాల్గొన్నారు.

పశువులకు గాలికుంటు నివారణ టీకాలు

గూడూరు/పెద్దవంగర : గూడూరు మండలంలోని బొద్దుగొండలో గురువారం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరంలో పశు వైద్యాధికారి రాము పశువులకు గాలికుంటు వ్యాధుల నివారణ టీకాలు వేశారు.అలాగే పెద్దవంగర మండలంలోని ఉప్పరగూడెం గ్రామంలో పశువైద్యాధికారి రాజశేఖర్ పశువులకు గాలికుంటు వ్యాధుల నివారణ టీకాలు వేశారు.

ముగిసిన జోనల్ స్థాయి స్పోర్ట్స్ మీట్



మరిపెడ : మూడ్రోజుల పాటు నిర్వహించిన భద్రాద్రి జోన్ పదో జోనల్ స్థాయి క్రీడా పోటీలు మండలం కేంద్రంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో గురువారం ముగిశాయి. చివరి రోజు ముఖ్యఅతిథిగా తొర్రూర్ డీఎస్పీ కృష్ణ కిషోర్, జోనల్ అధికారి స్వరూపరాణి, పాఠశాల ప్రిన్సిపాల్ దయాకర్ రావుతో కలిసి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ఓటమి గెలుపుకు నాంది అని అన్నారు. గెలిచిన విద్యార్థులు మరింత స్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. జోనల్ స్థాయి క్రీడలను నిర్వహించిన యాజమాన్యాన్ని డీఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ దయాకర్‌రావు, డిప్యూటీ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, మరిపెడ సీఐ రాజు, టీచింగ్ స్టాఫ్ శ్రీనివాసరావు, రవి, వెంకటేశ్వరరావు, నరేందర్, వివిధ పాఠశాలల పీఈటీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

‘మారింది ప్రభుత్వమే.. విధానాలు కాదు’



మహబూబాబాద్ అర్బన్ : ప్రజా ఉద్యమాల ఫలితంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ విధానాలనే అవలంబిస్తోందని టీపీటీఎఫ్ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి ముత్యాల రవీందర్ అన్నారు. గురువారం జిల్లా అధ్యక్షుడు రమేష్ అధ్యక్షతన నిర్వహించిన పది జిల్లాల బాధ్యుల ఆత్మీయ కలయిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ..విద్యారంగానికి, ఉపాధ్యాయులకు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను మర్చిపోయారన్నారు. అధికార, ప్రతిపక్షాలు ఒకరినొకరు దూషించుకోవడం మినహా ప్రజలకు చేసేదేమీ ఉండడం లేదని ఆరోపించారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.శ్రీనివాస్ కౌన్సిలర్లు చుంచు శ్రీశైలం, కార్యదర్శులు కవిత, భోగేశ్వర్, జిల్లా ప్రధాన కార్యదర్శి పులిచింత విష్ణువర్ధన్ రెడ్డి, పూర్వ రాష్ట్ర బాధ్యులు నర్సింహారెడ్డి, వేణుగోపాల్, కొండల్ రెడ్డి, ఐలయ్య, జిల్లా నాయకులు శ్రీనివాస్, సాంబయ్య, ప్రభాకర్, ఉపేందర్, శ్రీనివాస్, జనార్దన్, రవీందర్ రెడ్డి ఖమ్మం, వరంగల్, హన్మకొండ, సిద్దిపేట, మెదక్, నిజామాబాద్, వనపర్తి, నాగర్ కర్నూల్, హైదరాబాద్, నిర్మల్ జిల్లాల బాధ్యులు నాయకులు పాల్గొన్నారు.

కేసముద్రం: శ్రీవివేకవర్ధిని హైస్కూల్‌లో..



డోర్నకల్: మన్నెగూడెంలో..



చిన్నగూడూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో..



దంతాలపల్లి: విద్యార్థులతో ఉపాధ్యాయులు



ఘనంగా బాలల దినోత్సవం

భారత మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతి, బాలల దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా నెహ్రూ చిత్రపటాలకు, విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని చేపట్టిన కార్యక్రమంలో విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించారు. ఆయా కార్యక్రమాల్లో నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. **- సాక్షి నెట్‌వర్క్**



కొత్తగూడ: మండలకేంద్రంలో..



మహబూబాబాద్ అర్బన్: గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో స్వయంపాలన దినోత్సవం



గూడూరు: అప్పరాజ్‌పల్లి యూపీఎస్‌లో..



కురవిలో..



నర్సింహులపేట: పెద్దనాగారం హైస్కూల్‌లో..



మహబూబాబాద్ రూరల్: లక్ష్మీపురంలో..



మహబూబాబాద్ రూరల్: ముడుపుగల్‌లో..



పెద్దవంగరలో..



గార్ల: దంపకం బజారు అంగన్‌వాడీ కేంద్రంలో..



బయ్యారం: బాలుర ఉన్నత పాఠశాలలో..

రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

● ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్



నెల్లికుదురు: కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

నెల్లికుదురు : రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్ అన్నారు.ఈ మేరకు మండలంలోని రామన్నగూడెం, కాచికల్, నెల్లికుదురు, బ్రాహ్మణకొత్తపల్లి, మునగలవీడు, నైనాల, ఇనుగుర్తి మండలం చిన్న నాగారంలో సొసైటీ, ఐకేపీ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను గురువారం ప్రజా ప్రతినిధులు సంబంధిత అధికారులు, నాయకులు, రైతులు, మహిళా సంఘాల ప్రతినిధులతో కలసి ప్రారంభించారు. పార్టీలకు అతీతంగా కొనుగోలు కేంద్రాలు నిర్వహించాలని, కాంటాలు నిర్వహించిన 48గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమచేసేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసకుందన్నారు. కార్యక్రమంలో తొర్రూర్ ఏఎంసీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి, తహసీల్దార్ రాజు, ఎంపీడీఓ బాలరాజు, ఏడీఏ, సొసైటీ చైర్మన్లు కాసం లక్ష్మీచంద్రశేఖరరెడ్డి, గుండ వెంకన్న డైరెక్టర్లు, రైతులు, ఐకేపీ మహిళలు ఏఓ, ఏఈఓలు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలను పరిష్కరించండి

నెహ్రూసెంటర్ : విద్యుత్ అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ సూచించారు. గురువారం విద్యుత్ ప్రమాదాల నివారణ, పొదుపుపై జిల్లా కేంద్రంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..విద్యుత్ వినియోగదారులు, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిరంతర సరఫరా జరిగిలే అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు.త్వరలోనే విద్యుత్‌శాఖలో ఉద్యోగాల భర్తీ ప్రక్రియ ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. ఈ సదస్సులో విద్యుత్‌శాఖ జిల్లా ఎస్ఈ జె.నరేష్, డీఈ విజయ్, సునితదేవి, పెద్ది రాజు, రమాదేవి, ఏడీలు, ఏఈలు, లైన్‌మెన్లు, విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

పెళ్లి కావడం లేదని యువకుడి ఆత్మహత్య



కార్తీక్ (ఫైల్)

తొర్రూరు: వివాహం కావడం లేదనే బాధతో యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన గురువారం తొర్రూరు జరిగింది. ఎస్సై ఉపేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణానికి చెందిన కళ్యాణపు కార్తీక్ (34) గడియారాల దుకాణం నడుపుతూ జీవనం సాగించేవాడు. తనకు వివాహం కావడం లేదని స్నేహితులు, బంధువుల వద్ద చెబుతూ బాధపడేవాడు. ఈక్రమంలో జీవితంపై విరక్తి చెందిన యువకుడు గురువారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. తండ్రి రాజయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.


గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

మరిపెడ రూరల్: గుర్తుతెలియని వాహనం ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టగా ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన ఘటన మండలంలోని స్టేజితండా సమీపంలోని జాతీయ రహదారిపై గురువారం రాత్రి జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. చిన్నగూడూరు మండలం విస్సంపల్లి గ్రామానికి చెందిన బొమ్మ రాము (40) బతుకుదెరువు నిమిత్తం హైదరాబాద్‌లో ఉంటున్నాడు. ఈమేరకు ద్విచక్రవాహనంపై స్వగ్రామమైన విస్సంపల్లిలోని దశదిన కర్మకు హాజరయ్యాడు. తిరుగు ప్రయాణంలో స్టేజితండా సమీపంలో గుర్తతెలియని వాహనం ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టగా రాము ప్రమాదస్థలంలోనే మృతి చెందాడు. మృతుడికి భార్య ఉంది.

రక్తపు వాంతులు చేసుకొని వ్యక్తి ..

కేసముద్రం : రక్తపు వాంతులు చేసుకుని ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన రైల్వేస్టేషన్ ప్రాంగణంలో గురువారం చోటుచేసుకుంది. ఎస్సై మురళీధర్ రాజు తెలిపిన వివరాల ప్రకారం..గూడూరు మండలం రాజన్‌పల్లి శివారు కాలనీతండాకు చెందిన ధరావత్ రవీందర్ (27) కొంతకాలంగా టీబీతో బాధపడుతు చికిత్స చేయించుకుంటున్నాడు.ఈ నెల 13న గుంటూరు జిల్లాలోని ఆస్పత్రిలో వైద్యం చేయించుకుని, తిరిగి గురువారం కేసముద్రం రైల్వేస్టేషన్‌లో దిగాడు. రైల్వేస్టేషన్‌లో కూర్చుని ఉండగా, అతడికి ఒక్కసారిగా రక్తపు వాంతులు అవుతుండటంతో రైల్వేస్టేషన్ ప్రాంగణంలోకి వెళ్లాడు. అప్పటికే రక్తపు వాంతులు ఎక్కువకావడంతో మృతి చెందాడు. మృతుడి భార్య అనూష ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపాడు.

చికిత్స పొందుతున్న యువకుడు..



సురేష్ (ఫైల్)

బయ్యారం: పురుగులమందు తాగి చికిత్స పొందుతూ ఓ వ్యక్తి గురువారం రాత్రి మృతి చెందాడు. మండలంలోని కంబాలపల్లి గ్రామానికి చెందిన కుక్కమూడి సురేష్(30) రెండు సంవత్సరాల క్రితం గంధంపల్లి గ్రామానికి వలస వచ్చి కిరాయికి ఉంటూ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్నాడు. అయితే బుధవారం సాయంత్రం సురేష్ స్వగ్రామం కంబాలపల్లిలో పురుగులమందు తాగగా కుటుంబసభ్యులు చికిత్స నిమిత్తం జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. కాగా అతడి మృతికి గల కారణాలు తెలియలేదు. సురేష్‌కు రెండేళ్ల కూతురు, భార్య అనూష ఉంది. వారు విలపిస్తున్న తీరు పలువురిని కంటతడిపెట్టించింది. కాగా భార్య అనూష ప్రస్తుతం నిండుగర్భిణి.

ఒకరిపై కేసు నమోదు

బయ్యారం : వెంకట్రాంపురం క్రాస్‌రోడ్డు వద్ద గురువారం ఎస్సై తన సిబ్బందితో డ్రంకెన్ డ్రైవ్ తనిఖీ నిర్వహిస్తుండగా పందిపడె గ్రామానికి చెందిన లావుడ్య శేఖర్ అటుగా వచ్చి పోలీసులతో దురుసుగా ప్రవర్తించాడు. దీంతో శేఖర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తిరుపతి పేర్కొన్నారు.

ఇద్దరికి గాయాలు

నర్సింహులపేట : గోపతండా శివారులో గురువారం ఆటో అదుపుతప్పి కాల్వలో పడటంతో ఇద్దరికి గాయాలయ్యాయి. దీంతో వారిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

పోలీసుస్టేషన్ నుంచి పరారీకి నిందితుడి యత్నం

మహబూబాబాద్ రూరల్ : ఆటో చోరీ ఘటనలో నిందితుడిగా ఉన్న ఓ వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తీసుకురాగా అతడు బుధవారం రాత్రి పరారీకి యత్నించగా సదరు వ్యక్తిని పోలీసులు గురువారం రిమాండుకు తరలించారు. జిల్లా కేంద్రంలోని అన్నపూర్ణ కాంప్లెక్స్ విధిలో ఈ నెల 8వ తేదీన గుగులోత్ రాజ్ కుమార్‌కు చెందిన ఆటో చోరీకి గురైంది. దీంతో అతడు టౌన్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి నిందితుడి కోసం పోలీసులు గాలింపు చేపట్టారు. ఈ క్రమంలో వరంగల్ జిల్లా నర్సంపేటకు చెందిన చండాలి సంతోష్ కుమార్‌ను నిందితుడిగా గుర్తించిన పోలీసులు అతడిని అదుపులోకి తీసుకున్నారు. విచారణ నిమిత్తం ఉండగా బుధవారం రాత్రి పోలీసు స్టేషన్ ఒకటో అంతస్తులోని మూత్రశాలల గది నుంచి కిందకుదూకి పరారయ్యేందుకు యత్నించాడు. దీంతో సంతోష్ కుమార్ తలకు తీవ్ర గాయాలై, విద్యుదాఘాతానికి గురై వీపుపై కూడా గాయాలయ్యాయి. వెంటనే పోలీసులు అతడిని జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స చేయించారు. ఈ విషయంపై టౌన్ సీఐ పెండ్యాల దేవేందర్‌ను వివరణ కోరగా ఆటో చోరీ కేసులో నిందితుడు చండాలి సంతోష్ కుమార్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామన్నారు.

రేషన్ బియ్యం స్వాధీనం

మహబూబాబాద్ రూరల్ : జిల్లా కేంద్రంలోని రెడ్యానాయక్ కాలనీలో ఆటోలో తరలిస్తున్న రెండున్నర క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకుని ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేశామని టౌన్ సీఐ పెండ్యాల దేవేందర్ గురువారం తెలిపారు.రెడ్యానాయక్ కాలనీ ప్రాంతంలో ఓ ఆటో అనుమానాస్పదంగా కన్పించగా పోలీసులు అక్కడకు చేరుకునే క్రమంలో ఓ వ్యక్తి పరారై వెళ్తుండగా అతడిని పట్టుకున్నారన్నారు.

పంచరామాలకు ప్రత్యేక బస్సులు

తొర్రూరు : కార్తీక మాసం సందర్భంగా పంచరామాలు దర్శించే భక్తుల కోసం ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు తొర్రూరు డీఎం పద్మావతి తెలిపారు. ఈ నెల 17న తొర్రూరు నుంచి పంచరామాలకు ప్రత్యేక బస్సులు వెళ్తాయన్నారు. అమరావతి, భీమవరం, పాలకొల్లు, ద్రాక్షారామం, సామర్లకోటలోని ఆలయాల్లో దర్శనానికి భక్తులను తీసుకెళ్తామన్నారు. పెద్దలకు రూ.1,990, పిల్లలకు రూ.1,010 చార్జీ ఉంటుందన్నారు. ఇతర వివరాలకు 7382949420, 9989148206 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని కోరారు.

కందికొండ జాతరకు..

నెహ్రూసెంటర్ : కందికొండ జాతరకు నేడు ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ ఎం.శివప్రసాద్ గురువారం తెలిపారు. జాతరకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం మహబూబాబాద్ నుంచి మూడు బస్సులు నడుపుతున్నామన్నారు. ప్రత్యేక బస్సులో పెద్దలకు రూ.50, పిల్లలకు రూ.30 చార్జీగా వసూలు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

‘భూములు లాక్కోవడం తగదు’

గార్ల : విషపూరిత ఫార్మా కంపెనీ ఏర్పాటు కోసం లగచర్లలో రైతుల పంట భూములను లాక్కోవడం ప్రభుత్వానికి తగదని న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి జడ సత్యనారాయణ అన్నారు. బుధవారం గార్లలో జరిగిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రైతులు, ప్రజల అనుమతి లేకుండా విషపూరిత ఫార్మా కంపెనీ ఏర్పాటు చేయడానికి కలెక్టర్‌తో పాటు సిబ్బంది వెళ్లారని పేర్కొన్నారు. భద్రయ్య, శ్రీనివాస్, మల్లేష్, వెంకన్న, శంకర్, బాబూరావు, మైబల్లి, బజారయ్య, నర్సయ్య పాల్గొన్నారు.

పథకాల అమలులో విఫలం

తొర్రూరు : పథకాలు, గ్యారంటీల అమలులో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగ రామ్మోహన్‌రెడ్డి అన్నారు. గురువారం డివిజన్ కేంద్రంలో బీజేపీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ 11 నెలల్లోనే రాష్ట్ర ప్రభుత్వంపై ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చిందన్నారు.

బాధ్యతల స్వీకరణ

బయ్యారం : మండల పరిషత్ ప్రత్యేకాధికారిగా జిల్లా పరిషత్ సీఈఓ పురుషోత్తం గురువారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం సమగ్ర కుటుంబ సర్వే నిమిత్తం ఏర్పాటు చేసిన స్ట్రాంగ్‌రూమ్‌ను పరిశీలించారు.

పౌష్టికాహారం అందించాలి

మహబూబాబాద్ అర్బన్ : ఎస్సీ సంక్షేమ హాస్టళ్లో విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి సంక్షేమ శాఖ ఏఎస్‌డబ్ల్యూఓ శివ భాస్కర్ అన్నారు.

మహాసభలను విజయవంతం చేయాలి

మరిపెడ రూరల్ / గార్ల : ఈ నెల 16,17 తేదీల్లో డోర్నకల్‌లో జరిగే సీపీఎం జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని ఆ పార్టీ మరిపెడ మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్, సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కందునూరి శ్రీనివాస్, గార్ల మండల కార్యదర్శి అలవాల సత్యావతి పిలుపునిచ్చారు.

ప్రభుత్వ భూములను కాపాడాలి

నెల్లికుదురు : మండల కేంద్రంలోని 317, 34 సర్వే నంబర్లలో గల ప్రభుత్వ భూమిని కాపాడి ఇళ్లు లేని పేదలకు పంపిణీ చేయాలని సీపీఎం మండల కార్యదర్శి ఇసంపెల్లి సైదులు ప్రభుత్వాన్ని కోరారు.

బిర్సాముండా ఆశయ సాధనకు కృషి చేయాలి

గూడూరు : ఆదివాసీ గిరిజనులు బిర్సాముండా ఆశయ సాధనకు కృషి చేయాలని తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు బొల్లి సారయ్య అన్నారు. మండల కేంద్రంలో గురువారం బిర్సాముండా జయంతి నిర్వహించారు.

ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఎన్నిక

డోర్నకల్ : ఎమ్మార్పీఎస్ మండల కమిటీని గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మాతంగి అనిల్‌కుమార్, అధికార ప్రతినిధిగా బోరగల్ల రమేష్, ప్రధాన కార్యదర్శిగా పుట్టల చంద్రయ్య, ఉపాధ్యక్షులుగా దారమల్ల శ్రీను, గుద్దేటి మల్లయ్య, కందుల మధు, కార్యదర్శిగా నెమిలి వెంకన్న ఎన్నికయ్యారు. వీరికి ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు గుగ్గిళ్ల పీరయ్య, జిల్లా నాయకుడు పుట్టల వెంకటేశ్వర్లు నియామక పత్రం అందజేశారు.

భక్తులకు ఎలాంటి ఇబ్బందీ కలగొద్దు

● ప్రభుత్వ విప్ డాక్టర్ రాంచంద్రునాయక్



కురవి: సూచనలిస్తున్న రాంచంద్రునాయక్

కురవి : కందికొండ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రాంచంద్రునాయక్ సూచించారు. గురువారం కందికొండ జాతర పనులను, పరిసరాలను ఆయన పరిశీలించి అధికారులు, పోలీసులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జాతరకు అధిక సంఖ్యలో అయ్యగారిపల్లి వైపు నుంచి భక్తులు వస్తారని, పాత పద్ధతిలో ట్రాఫిక్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యక్రమంలో అంబటి వీరభద్రం గౌడ్, బండి వెంకటరెడ్డి, కొర్ను రవీందర్‌రెడ్డి, ఇస్లావత్ సుధాకర్ పాల్గొన్నారు.

వార్డుస్థాయి నుంచి విజయం సాధించాలి

డోర్నకల్ : త్వరలో జరగబోయే పంచాయతీ ఎన్నికల్లో వార్డుస్థాయి నుంచి కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించేందుకు కార్యకర్తలు కృషి చేయాలని జాటోత్ రామచంద్రు నాయక్ కోరారు.

సైన్స్‌ల్యాబ్ ప్రారంభం

మరిపెడ : స్థానిక మోడల్ స్కూల్‌లో నిర్మించిన సైన్స్ ల్యాబ్‌ను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే జాటోత్ రాంచంద్రునాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్ కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

మహబూబాబాద్ అర్బన్ : ఉపాధ్యాయ, అధ్యాపక, విద్యారంగ సమస్యల పరిష్కారమే ధ్యేయమని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల్లో, ప్రభుత్వ డిగ్రీ కళాశాల్లో గురువారం ఎమ్మెల్సీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సిరెడ్డి మాట్లాడుతూ..ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను ప్రభుత్వంతో పోరాడి సాధించామన్నారు. యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మల్లారెడ్డి, జిల్లా అధ్యక్షులు మురళీ కృష్ణ, ప్రధానకార్యదర్శి యాకూబు, మండల అధ్యక్షప్రధాన కార్యదర్శులు కుమార్, రాజశేఖర్, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు పాల్గొన్నారు.

‘ఎమ్మెల్సీగా మరోసారి గెలిపించుకుందాం’

నెల్లికుదురు / దంతాలపల్లి : ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడంలో ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి కృషి ఎంతో ఉందని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జంగయ్య అన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మరోసారి నర్సిరెడ్డిని గెలిపించుకుందామని కోరుతూ దంతాలపల్లి మండలంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించి ఉపాధ్యాయులను కోరారు.

సంక్షిప్త సమాచారం

క్షేత్ర సందర్శన

మహబూబాబాద్ రూరల్ : గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ కళాశాల విద్యార్థులు గురువారం మండలంలోని కంబాలపల్లిలో క్షేత్ర సందర్శన నిర్వహించారు. మిరప మొక్కలకు ఆశింపజేసే పురుగుల నివారణపై రైతులకు అవగాహన కల్పించారు.

మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలి



మహబూబాబాద్ : మహిళలు అన్నిరంగాల్లో రాణిస్తూ ఆర్థికంగా బలోపేతం కావాలని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి అన్నారు. మున్సిపల్ పరిధిలోని 23వ వార్డులో కౌన్సిలర్ మార్నెని శ్రీదేవి, దైవ కృప స్వచ్ఛంద సేవా సంస్థ సహకారంతో కుట్టుమిషన్ శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసి 100మందికి శిక్షణ ఇచ్చారు. కాగా గురువారం శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.

పందిపంపులపై రిజర్వాయర్ నిర్మించాలి

కొత్తగూడ : కొత్తగూడ, గంగారం మండలాల రైతులకు సాగు, తాగునీరు అందించేందుకు పందిపంపుల వాగుపై రిజర్వాయర్ నిర్మించాలని తుడుందెబ్బ రాష్ట్ర సాంస్కృతిక కార్యదర్శి ఆగబోయిన రవి డిమాండ్ చేశారు.

పని చేసే వారికి గుర్తింపు

కొత్తగూడ : పార్టీ కోసం కష్టపడి పని చేసిన వారికి తగిన గుర్తింపు వస్తుందని బీజేపీ అనుబంధ ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి జాడి రామరాజు అన్నారు. మండలకేంద్రంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.

ఘనంగా సహకార వారోత్సవాలు

గార్ల : 71వ అఖిల భారత సహకార వారోత్సవాలను గురువారం గార్లలోని సహకార సొసైటీలో పీఏసీఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ సహకార సంఘం జెండాను ఆవిష్కరించారు.

రోడ్డు వెడల్పును తగ్గించాలి

కేసముద్రం : అంబేడ్కర్ సెంటర్ నుంచి విలేజ్‌కేసముద్రం దర్గా వరకు చేపట్టనున్న 100 ఫీట్ల రోడ్డు వెడల్పును, 60 ఫీట్లకు తగ్గించాలని సీపీఐ మండల కార్యదర్శి చొప్పరి శేఖర్, సహాయ కార్యదర్శి మంద భాస్కర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో జరిగిన ఆర్గనైజింగ్ కమిటీ సమావేశంలో వారు మాట్లాడారు.

సమస్యలు పరిష్కరించాలి

నెహ్రూసెంటర్ : తప్పుడు పత్రాలతో భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకుని కొంతమంది తమను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, సమస్యను అధికారులు పరిష్కరించి న్యాయం చేయాలని కేసముద్రం విలేజ్‌కు చెందిన శోసకండ రాధిక కోరారు. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో గురువారం ఆమె తన కుటుంబ సభ్యులతో కలిసి మాట్లాడారు. కార్యక్రమంలో వెంకటాద్రి, రమేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డైట్ చార్జీలు పెంచాలి

మహబూబాబాద్ అర్బన్ : ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం డైట్ చార్జీలు పెంచాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయంలో ఎదుట గురువారం ఎస్ఎఫ్ఐ నాయకులు ధర్నా నిర్వహించారు. అనంతరం ఏఈఓ కార్యాలయంకు వినతి పత్రం అందజేశారు.

దాతలు ముందుకు రావాలి

నెల్లికుదురు : ప్రభుత్వ కళాశాల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ బండి శ్రీనివాస్ కోరారు. గురువారం తొర్రూర్ మండలానికి చెందిన లక్ష్మిబంజారా యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు నూనావత్ రమేష్ కళాశాలకు రూ.4వేల విలువ చేసే కుర్చీలను అందించారు.

రైతులను ఇబ్బంది పెడితే చర్యలు

దంతాలపల్లి : ధాన్యం కాంటాలు వేయడంలో రైతులను ఇబ్బందులు పెడితే కఠిన చర్యలు తప్పవని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయనిర్మల అన్నారు. గురువారం మండలకేంద్రంలోని కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు.

మద్దతు ధరకే పత్తికొనుగోలు చేయాలి

దంతాలపల్లి : ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకే రైతుల నుంచి పత్తి కొనుగోలు చేయాలని డీఎంఒ వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం పనుమటిగూడెం స్టేజివద్ద బాలాజీ కాటన్ మిల్లును ఆయన సందర్శించారు.

మత్స్యకారులకు అండగా ప్రభుత్వం

తొర్రూరు రూరల్ : రాష్ట్రంలోని మత్స్యకారులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని తొర్రూరు మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమాండ్ల తిరుపతిరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని గోపాలగిరి, తొర్రూరు పెద్ద చెరువుల్లో ప్రభుత్వం అందజేసిన చేప పిల్లలను వదిలారు.

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.



ఎస్.కె. అన్వర్ పాషా, (S.R) : 7997958185
ఐ. సతీష్ (S.R) (డోర్నకల్) : 9640394736
ఎం. మురళి, (S.R) (తొర్రూరు) : 7680822646